


# కేక - LOUD CRY

దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక!

మూలవాక్యము : యిర్మీయా 4:8 ఇందుకై గోనెపట్ట కట్టుకొనుడి, రోదనము చేయుడి. **కేకలువేయుడి.**

1. **Judges(న్యాయాధిపతులు) 7:20 యుద్ధకేక:**

   అట్లు ఆ మూడు గుంపుల వారు బూరలను ఊదుచు ఆ కుండలను పగులగొట్టి, యెడమ చేతులలో దివిటీలను కుడి చేతులలో ఊదుటకు బూరలను పట్టుకొని **యెహోవా ఖడ్గము గిద్యోను ఖడ్గము అని కేకలు వేసిరి.**

2. **1 Kings(మొదటి రాజులు) 18:39 విజయపుకేక:**

   అంతట జనులందరును దాని చూచి సాగిలపడి **యెహోవాయే దేవుడు,యెహోవాయే దేవుడు అని కేకలువేసిరి.**

3. **Psalms(కీర్తనల గ్రంథము) 84:2 ఆనందపుకేక:**

   యెహోవా మందిరావరణములను చూడవలెనని నా ప్రాణము ఎంతో ఆశపడుచున్నది అది సొమ్మసిల్లుచున్నది. **జీవముగల దేవుని దర్శించుటకు నా హృదయమును నా శరీరమును ఆనందముతో కేకలు వేయుచున్నవి.**

   **Isaiah(యెషయా గ్రంథము) 65:14**

   **నా సేవకులు హృదయానందము చేత కేకలు వేసెదరు గాని** మీరు చింతాక్రాంతులై యేడ్చెదరు. మనోదుఃఖము చేత ప్రలాపించెదరు.

4. **Matthew(మత్తయి సువార్త) 14:26 భయము చేత కేక:**

   ఆయన సముద్రముమీద నడుచుట శిష్యులు చూచి తొందరపడి **భూతమని చెప్పుకొని భయముచేత కేకలువేసిరి.**

5. **Matthew(మత్తయి సువార్త) 20:30 సహాయముకొరకు కేక:**

   ఇదిగో త్రోవ ప్రక్కను కూర్చున్న యిద్దరు గ్రుడ్డివారు యేసు ఆ మార్గమున వెళ్లుచున్నాడని విని**ప్రభువా, దావీదు కుమారుడా, మమ్మును కరుణింపుమని కేకలు వేసిరి.**

6. **Matthew(మత్తయి సువార్త) 21:9 స్తుతి కేక:**

   జనసమూహములలో ఆయనకు ముందు వెళ్లుచుండిన వారును వెనుక వచ్చుచుండిన వారును **దావీదు కుమారునికి జయము(మూలభాషలో-హోసన్నా) ప్రభువు పేరట వచ్చువాడు స్తుతింపబడును గాక!** సర్వోన్నతమైన స్థలములలో జయము(మూలభాషలో-హోసన్నా) అని కేకలు వేయుచుండిరి.




7. **Mark(మత్తయి సువార్త) 14:30,31 రక్షించమని కేక:**

   గాలిని చూచి భయపడి మునిగిపో సాగి ఓ ప్రభువా, నన్ను రక్షించుమని కేకలు వేసెను.

8. **యోహాను 19:15 సిలువ వేయుమని కేక:**

   అందుకు వారు – ఇతనిని సంహరించుము సంహరించుము,సిలువ వేయుము అని కేకలు వేసిరి.

9. **అ. కా : 22:22 చంపుమని కేక:**

   అప్పుడు ఇటువంటి వాడు బ్రతుకు తగడు భూమి మీద వుండకుండ వానిని చంపి వేయుడని కేకలు వేసిరి.

**Have you ever cried loudly?**

నువ్వు ఏ కేక వేస్తున్నావు ?